# 339 (Old Syllabus)

**II**

**Total No. of Questions – 10**
**Total No. of Printed Pages - 4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - III
## TELUGU, Paper - I
**(Modern Language)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

సూచన : ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలోనే సమాధానాలు రాయండి.

I. (అ) ఈ క్రింది పద్యములలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. 1 × 8 = 8

(1) గద్యముఁ బద్యముం బెనుపఁ గైకొనుటొండె, ధ్రువా ప్రబంధ సం
పద్యుతుఁడౌట యొండె, మృదుభాషలఁ బ్రోద్దులు పుచ్చుటొండె, లో
కోద్యమ లక్షణం బెఱుఁగు టొండెఁ గడున్బజియించుఁ గాక, యే
విద్యలు నేరఁడేనిఁ బృథివిం బశువాతఁడెగా గణింపగన్

(2) విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశ బంధుఁడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నెఱుంగని వాడు మర్త్యుడే !

(ఆ) ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించండి. 1 × 4 = 4

(1) వారల పేర్మిఁగాదె – – – – – – ధురీణతఁ బేర్మిఁ బొందెడున్.

(2) జలజాతాసన – – – – – – – వ్యాపారము ల్నేర్తురే ?

II. ఈ క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $3 \times 4 = 12$

(1) వెలసితి వీవ ధర్మదేవత వనగాన్.

(2) వాలమున్ శృంగ ద్వంద్వము లేని యెద్దతడన( జెల్లు

(3) నీవనుచు( బల్కిన చందము దోచె మానినీ !

(4) పెరటి చెట్టుగ నాటింతు( బెంపు గనుము.

(5) తెగ( గోసితి మొదలంట బందుగుల తగులెల్లన్.

(6) చేరి మూర్ఖుని మనసు రంజింపరాదు.

III. ఈ క్రింది వానిలో ఒక దానికి **25** పంక్తులలో సమాధానం రాయండి. $1 \times 8 = 8$

(1) సావిత్రి గుణ శీలాలను వివరించండి.

(2) దమయంతిలో రాజహంస సంభాషించిన విధము వివరించండి.

(3) శ్రీకృష్ణుడు తన దక్షిణ నాయకత్వాన్ని ఏ విధంగా చాటుకొన్నాడు ?

IV. ఈ క్రింది వానిలో రెండింటికి **5** లేక **6** పంక్తులలో సమాధానాలు రాయండి. $2 \times 4 = 8$

(1) త్రివిక్రముడు పుత్రుని దూషించిన విధము తెలపండి.

(2) ఎఱ్ఱన రస పోషణ గురించి రాయండి.

(3) మునులు కిరాతునితో ఏమన్నారు ?

(4) వివేక భ్రష్టుల సంపాతము లేవిధంగా ఉంటాయి ?

V. ఈ క్రింది వానిలో ఒక దానికి **25** పంక్తులలో సమాధానాం రాయండి. $1 \times 8 = 8$

(1) తెలుగు సాహిత్యంలో కానవచ్చే వైష్ణవ మత పారమ్యాన్ని వివరించండి.

(2) త్యాగయ్య కృతులలో విశిష్టతను తెలుపండి.

(3) వ్యావహారికోద్యమం కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషిని తెలుపండి.

VI. ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సమాధానాలు రాయండి. $2 \times 4 = 8$

(1) పాల్కురికి సోమన రచించిన రెండు గ్రంథాలను గురించి తెలియజేయండి.

(2) కుందేలు – కోతుల కథ రాయండి.

(3) వేంకమాంబకు మహిమలు అబ్బిన విధం వివరించండి.

(4) కైఫీయత్ వలన ప్రయోజనం ఏమిటి ?

VII. ఈ క్రింది వానిలో రెండింటికి 20 పంక్తుల సమాధానాలు రాయండి. $2 \times 6 = 12$

(1) కావ్య నిర్వచనములను పేర్కొనండి.

(2) కావ్య హేతువులను వివరించండి.

(3) కావ్య ప్రయోజనములేవి ?

(4) కావ్య భేదములను విశదీకరించండి.

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి 20 పంక్తుల సమాధానాలు రాయండి. $2 \times 6 = 12$

(1) విమర్శకుని లక్షణాలేవి ?

(2) విమర్శ ప్రయోజనములెట్టివి ?

(3) తెలుగులో విమర్శ పద్ధతులలోని భేదాలేవి ?

(4) విమర్శ లక్షణాలను పేర్కొనండి.

IX. (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. $1 \times 5 = 5$

(1) ముక్తపదగ్రస్తం

(2) ఉపమాలంకారం

(3) అప్రస్తుత ప్రశంసాలంకారం

(ఆ) ఈ క్రింది వాక్యాలలోని అలంకారాన్ని గుర్తించి, లక్షణంతో సమన్వయించండి. 1 × 5 = 5

హనుమంతుడు సముద్రాన్ని లంఘించెను.

మహాత్ములకు సాధ్యంకానిది లేదు కదా !

X. (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయిం చేయండి. 1 × 5 = 5

(1) శార్దూలము

(2) తేటగీతి

(3) కందము

(ఆ) ఈ క్రింది పద్యపాదమునకు గణ విభజన చేసి, యతి ప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి. 1 × 5 = 5

"ననుభవదీయ దాసుని మనంబున నెయ్యపుఁ గిన్నుఁ బూని తా"

---